# చంద్రగిరిలో పులివర్తి నాని ప్రభంజనం

43852 వేల ఓట్ల మెజార్టీ

చంద్రగిరిలో అంబరాన్ని అంటిన సంబరాలు

వివరాలు 8లో



పులివర్తి నానికి డిక్లరేషన్ అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి

17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 5 జూన్ 2024 | పేజీలు 9




45వేలు మెజార్టీ
నగరి



2,20,479 మెజార్టీ
చిత్తూరు టీడీపీ ఎంపీ



14569 మెజార్టీ
తిరుపతి
వైకాపా ఎంపీ



6వేలు పైలుచిలుకు
మెజార్టీ
పుంగనూరు
వైకాపా ఎమ్మెల్యే

# కూటమి ప్రభంజనం

- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో హవా
- 14 అసెంబ్లీ స్థానాలకు 13 స్థానాలు కూటమి విజయం
- పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 6వేల పైచిలుకు ఓట్లతో విజయం
- తిరుపతి, చిత్తూరు రెండు ఎంపీ స్థానాల్లో తిరుపతి టికెట్ వైసీపీ కైవసం చేసుకోగా చిత్తూరు కూటమి విజయం సాధించింది
- ప్రజా తీర్పుతో తలకిందులైన వైసీపీ ఫలితాలు
- ఆనందోత్సాహాల నడుమ సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నేతలు తెలుగు తమ్ముళ్లు మహిళ నేతలు కార్యకర్తలు అభిమానులు



వివరాలు 2లో



# కూటమి ప్రభంజనం

**అమరావతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. దీనిలో భాగంగా ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలకు రెండు ఎంపీ స్థానాలకు గాను 13 అసెంబ్లీ స్థానాల్లో కూటమి విజయం సాధించింది. అయితే చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం ఆదిక్యతలో ఉన్నారు. అయితే ఈవీఎంలు తెరిచి ఉండడంతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఈసీకి ఫిర్యాదు చేయడంతో పుంగనూరులో కౌంటింగ్ ప్రక్రియ ఆగిపోయింది. అనంతరం కౌంటింగ్‌కొనసాగగా 6వేల పైచిలుకు ఓట్లు మెజార్టీతో పెద్ది రామచంద్రారెడ్డి గెలుపొందారు. ఇప్పటికే తిరుపతి జిల్లాలో గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెరుగ మురళీధర్‌కి 80,929 ఓట్లు రాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు 100844 ఓట్లు వచ్చాయి. దీంతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ 19015 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యకు 81,362 ఓట్లు రాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ కు 109724 ఓట్లు వచ్చాయి. దీంతో ఆమె 28,362 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుపల్లి రామ్ కుమార్ రెడ్డి కు 87262 ఓట్లు రాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కురగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ కు102716 ఓట్లు వచ్చాయి. దీంతో ఆమె 15454 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డికు 77575 ఓట్లు రాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి కు1,19554 ఓట్లు వచ్చాయి. దీంతో బొజ్జల సుధీర్ రెడ్డి 41 ,979 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సత్యవేడు నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్‌కు 81,311 ఓట్లు రాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలంకు 84,623 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన 3315 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కు 98304 ఓట్లు రాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి 140861 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన 42, 557 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే తిరుపతి నియోజకవర్గ పరిధిలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి కు 58,631 ఓట్లు రాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు కు 118184 ఓట్లు వచ్చాయి. దీంతో ఆరని శ్రీనివాసులు 59553 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఇక తిరుపతి, చిత్తూరు ఉమ్మడి ఎంపీ స్థానాల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తికి 6,32,228 ఓట్లు వచ్చాయి. వంప్రసాద్‌కు 6,17,659 ఓట్లు వచ్చాయి. దీంతో వైసీపీ ఎంపీ గురుమూర్తి 14,569 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. ఇక చిత్తూరు ఎంపీ కూటమి అభ్యర్థి దగ్గు మాల ప్రసాద్ రావు వైసీపీ ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప పై అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. చిత్తూరు జిల్లాలో గంగాధర్ నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిపై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వివిఎం.థామస్ విజయం సాధించారు. పూతలపట్టు నియోజకవర్గం పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్‌పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ విజయం సాధించారు. నగిరి నియోజకవర్గం పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఆర్కే రోజాపై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గెలుపొందారు. చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.విజయనంద రెడ్డిపై గురజాల జగన్మోహన్ గెలుపొందారు. పలమనేరు నియోజకవర్గం పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వెంకట గౌడ్ పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ఎన్ అమర్నాథరెడ్డి గెలుపొందారు. పుంగనూరు నియోజకవర్గ పరిధిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల రామచంద్రారెడ్డిపై మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 6వేల పైచిలుకు ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఇక కుప్పంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్‌జె భరత్‌పై మాజీ ముఖ్యమంత్రి కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి నారా చంద్రబాబునాయుడు విజయం సాధించారు. మొత్తం మీద ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లాలో 14వ అసెంబ్లీ స్థానాలకు 13 అసెంబ్లీ స్థానాలు కూటమిదేపై చేయి అయింది. తిరుపతి జిల్లా పూర్తిస్థాయిలో అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. దీంతో తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లాలో తెలుగు తమ్ముళ్లు టిడిపి నేతలు కార్యకర్తలు మహిళ నేతలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు. జగన్‌కి రాష్ట్ర ప్రజలు ప్రధానంగా తిరుపతి చిత్తూరు జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ఇక భవిష్యత్తులో వైకాపా పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం తిరుపతి చిత్తూరు జిల్లాలో ఉంటుందని తెలుస్తోంది.

## ఊరందూరులో బొజ్జల కుటుంబ సభ్యుల సంబరాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి విజయం వైపు దూసుకు పోతుండడంతో తన స్వగ్రామమైన ఊరందూరు గ్రామంలో ముందస్తు సంబరాలు బొజ్జలసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషిత రెడ్డీ కుటుంబీకులు తెలిపారు. బొజ్జల రిషిత రెడ్డి, బొజ్జలబృందమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఊహించలేని మార్పులు తీసుకొని రావడం ఎవరు ఊహించలేని పరిణామమని ఇంతటి విజయాన్ని చేకూర్చిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి 43వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం శ్రీకాళహస్తి చరిత్రలోనే ఇంతవరకు ఎక్కడ సాధ్యం కాలేదని ,ఇంతటి విజయాన్ని తమ కుటుంబానికి అందజేసిన నియోజకవర్గ ప్రజలకు వారు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోవడానికి తమ వంతు కృషి చేస్తామని, అదేవిధంగా శ్రీ కాళహస్తి పట్టణంలోని దేవస్థానం, మరియు స్కిట్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని పునర్ వైభవం తీసుకుని ఇచ్చే విధంగా కార్యాచరణ చేపడతామని ఆమె తెలియజేశారు.



## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఫాం-22

**శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజక వర్గం నుండి గెలుపొందిన తెలుగుదేశం అభ్యర్థి బొజ్జలసుధీర్ రెడ్డికి శ్రీపద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ సెంటర్ నందు ఎన్నికల డిక్ల రేషన్ ఫాం-22 168- శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రవి శంకర్ రెడ్డి అందజేశారు.



సుధీర్ రెడ్డికి డిక్లరేషన్ అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి

## బొజ్జల సుధీర్ రెడ్డి విజయం

**చతికిలబడ్డ బియ్యపు**

**టీడీపీ కూటమికి 43,304 ఓట్లు మెజార్టీ**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రికార్డు సృష్టించారు. 1952 నుంచి శ్రీకాళహస్తి ఎన్నికల చరిత్రలో ఎవరూ సాధించని మెజార్టీ సాధించారు. చరిత్రను తిరగరాస్తూ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి 43,304 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. టీడీపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి 1,21,565 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డికి 78,261ఓట్లు వచ్చాయి. టీడీపీ కూటమి విజయంతో శ్రీకాళహస్తిలో సంబరాలు అంబరాన్నంటాయి. గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. తిరుపతి నగరంలోని శ్రీ పద్మావతి విశ్వ విద్యాలయం ప్రాంగణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించి 14 టేబుళ్ల ద్వారా 21 రౌండ్లు ఓట్లు లెక్కింపు జరిగింది. మొదటి రౌండు నుంచి టీడీపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధిక్యత కనబరుస్తూ వచ్చారు. కనీసం ఒక్క రౌండులో కూడా వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డికి ఆధిక్యత రాలేదు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి ఈవీఎంల ద్వారా 1,19,554 ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,011 ఓట్లు వచ్చాయి. ఇక బియ్యపు మధుసూదనరెడ్డికి ఈవీఎంల ద్వారా 77,575 ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 686 ఓట్లు వచ్చాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2,06,914 ఓట్లు (ఈవీఎంల ద్వారా) పోల్ అయ్యాయి. శ్రీకాళహస్తిలో పోల్ అయిన ఓట్లలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి 58.08శాతం ఓట్లు... బియ్యపు మధుసూదన్ రెడ్డికి 37.39శాతం వచ్చాయి. అంటే వీరిద్దరి మధ్య 20.69శాతం ఓట్ల తేడా వచ్చింది. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డికి 1,09,541 ఓట్లు (55.89శాతం), టీడీపీ అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి 71,400(36.43శాతం) ఓట్లు వచ్చాయి. అప్పట్లో వీరిద్దరి మధ్య ఓట్ల వ్యత్యాసం 19.46శాతం. అయితే ఈ ఎన్నికల్లో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఏకంగా 21.65శాతం ఓట్లు అధికంగా సాధించడం విశేషం. ఇక ఈ సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి మొత్తం 15మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఇందులో కె.సురేంద్రబాబు (బీయస్పీ) కు 1,403, డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు (కాంగ్రెస్) కు 3,002, కె.దీనాద్ బాబు (భారత చైతన్య యువజన పార్టీ)కు 547, డాక్టర్ జి.రమేష్ (నేషనలిస్ట్ జనశక్తి పార్టీ)కు 113, డి.గోవిందస్వామి (సమాజ్ వాది పార్టీ)కి 90, రొమ్మాల నిరంజన్ రెడ్డి (జైభారత్ నేషనల్ పార్టీ)కి 144, అత్తిరాల పావని (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా)కి 134, పలి పుష్పలత (వీసీకే)కు 124 వంతున ఓట్లు వచ్చాయి. ఇక స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన చుక్కల ఎల్లయ్యకు 100, కె.చిరంజీవికి 261, పి.శ్రీనివాసులురెడ్డికి 334, పేరం నాగరాజునాయుడుకు 228, టి.భాస్కర్‌కు 1,018 వంతున ఓట్లు వచ్చాయి. శ్రీకాళహస్తిలో నోటాకు 1,949మంది ఓటు వేశారు.



## కూటమి విజయంతో ఎంజీ రెడ్డి సంబరాలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపును స్వాగతిస్తూ రేణిగుంట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంజి రెడ్డి తన కార్యాలయంలో బాణాసంచి పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంజిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా ఉమ్మడి కూటమి అభ్యర్థి అయినటువంటి బొజ్జల సుధీర్ రెడ్డి గెలవాలని ఆయన నేతృత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని సహుద్దేశంతో కూటమి కట్టినట్టు బొజ్జల సుధీర్ రెడ్డికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు గెలుపుతో పట్టం కట్టారని ఎంజిరెడ్డి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అన్యాయాలు అక్రమాలు ప్రజల గ్రహించి ఈ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని అందుకుగాను నేడు జరిగిన ఎన్నికల ఈ ఫలితాలు నిదర్శనం అని ఎంజి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏంజెరెడ్డి అనుచరులు టిడిపి నాయకులు కార్యకర్తలు బుల్లెట్ రాజా, కిషోర్, షఫీ, పవన్, విశాల్, శివ, తేజ, మోహన్, పాల్గొన్నారు.

## ఆరణికి జగన్నాథం అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన ఆరణి శ్రీనివాసులుకు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారక సమితి సభ్యులు జగన్నాథం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అని పేరుతో తయారుచేసిన బోర్డును అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వాదంతో దేవుడు ఆశీస్సులతో విజయం సాధించడం సంతోషకరమన్నారు. ప్రజలు అందించిన ఆదరణ విజయ సాధించిన వీరు అదే స్థాయిలో ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి వారి మన్ననలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామారావు ఉన్నారు.

## ఉత్కంఠకు తెరపడింది



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అత్యధిక మెజార్టీ స్థానాల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయ ఢంకా మోగించడంతో చౌడేపల్లిలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు సంబరాలు చేసుకున్నారు మండల తెదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) బిసి నేత ఆవుల రామచంద్రయ్యల ఆధ్వర్యంలో ఇండియా కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు స్థానిక బస్టాండ్ నందు టపాకాయలు పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మంచి జరుగుతుందన్నారు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చైర్మన్ పదవికి కామిరెడ్డి రాజీనామా



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తన పదవికి మంగళవారం రాజీనామా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో జరిగిన సార్వాత్రిక ఎన్నికల ఫలితాలలో అనూహ్యమైన ఫలితాలు రావడం చాలా బాధకరమని నెల్లూరు జిల్లా కేంద్ర సహకారం బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తూ తాను నైతిక బాధ్యత వహిస్తూ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు. అదే విదంగా చిల్లకూరు సొసైటీ అధ్యక్షులుగా కూడ అయన రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

## జనసేన నేతల సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో జనసేన నేతలు మంగళవారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తలు సమూహంగా ఆనందోత్సవాల మధ్య స్వీట్లు పంచుకుంటూ కేరింతలతో హోరెత్తారు. తిరుపతి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి కిరణ్ రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమితో పాటు జనసేన తిరుపతి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు భారీ మెజారిటీతో విజయం సాధించడం శుభ పరిణామం తెలిపారు. పవన్ కళ్యాణ్ నమ్మకంతో శ్రీవారి ఆశీస్సులతో తిరుపతిలో జనసేన విజయం ప్రజ విజయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, ఆకేపాటీ సుభాషిని, పార్ధు, జన సైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా తీర్పుకు కృతజ్ఞతలు

**- కూటమి విజయంతో చంద్రబాబుకు పాలాభిషేకం**

**- పార్లమెంటు కార్యాలయంలో టీడీపీ విజయోత్సవ సంబరాలలో పార్టీ నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి విజయానికి కృషి చేసిన ప్రజా తీర్పుకు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన అభ్యర్థులు భారీ మెజారిటీగా విజయం సాధించడంతో మంగళవారం రేణిగుంట రోడ్డులోని టిడిపి పార్లమెంటు కార్యాలయంలో నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భారీ కట్ అవుట్ కు టిడిపి నేతలతో కలిసి పాలాభిషేకం చేపట్టారు. అనంతరం రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ రాష్ట్రానికి పట్టిన పీడ చంద్రబాబుకి పట్టిన దరిద్రం వదిలింది అని గుమ్మడికాయతో దిష్టి తీసి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా సేవలు అందించాలని కొనియాడారు. అలాగే టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ముందుచూపుతో అన్ని విధాలుగా ఆలోచించి ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడిగా చంద్రబాబుకు ముఖ్యమంత్రి పదవితో సరైన తీర్పునిచ్చారని కొనియాడారు. ఈ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో కానీ ఇబ్బందులకు గురి చేసిన ఏ మాత్రం పట్టించుకోకుండా తన వంతు ప్రజల కోసం పోరాడారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన వైసీపీని ప్రజలు ఓటుతో అతక్పా తాళంకి తొక్కి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ఉమ్మడి మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా అమలు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఇన్నాళ్లు కార్యకర్తలందరూ కష్టపడిన కష్టాన్ని గుర్తించి వారికి తగిన విధంగా న్యాయం చేయడానికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందన్నారు. రైతులకు కార్మికులకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లందరికి కూడా తగిన రీతిలో అభివృద్ధి చేయడానికి ఎన్నో పథకాలతో ముందుకు రావడానికి చంద్రబాబు నాయుడేనని తెలియజేశారు. సంబరాల్లో భాగంగా నరసింహా యాదవ్ పనిపాక లక్ష్మీ, నాయకులు ప్రసాద్, శ్రీధర్ వర్మ, కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరితో కలసి పంచుకున్నారు. మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయ వంతం కావడానికి కూడా ప్రజల సహకారంతో కార్యకర్తలు శ్రమించిన తీరు ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ద్వారా జనసేన పార్టీ అధినాయకుడు అభినందనీయమని తెలియ జేశారు. ఈ సంబరాల కార్యక్రమంలో కృష్ణయాదవ్, రామాయాదవ్, చేజర్ల మనోహర్ ఆచారి, పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, పుష్పావతి యాదవ్, చింత చెంగయ్య పార్లమెంట్ అధికార ప్రతినిధి సురేందర్ నాయుడు, రుద్రకోటి సదాశివం, వేణుగోపాల్ నాయుడు, శాంతియాదవ్, సింధుజ, చింతా భరణి యాదవ్, హేమంత్ కుమార్ యాదవ్, బాలకృష్ణ నాయుడు, ఎన్టీఆర్ అభిమానులు, నాని, మిత్రబృందం, పార్టీ శ్రేణులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదిత్యునిపై వేణుగోపాలుడు

**చంద్రప్రభ వాహన పై ఊరేగిన ముప్వగోపాలుడు**



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా మంగళవారం సకల చరాచర జీవకోటి వెలుగులు ప్రసాదించే సూర్యనారాయణుడుపై అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన వేణుగోపాల స్వామి ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో మేలు కొలిపి శుద్ధితోమాల కొలువు పంచాంగ శ్రవణం అర్చన మొదటి గంట సర్వదర్శనం, ఊరేగింపు అనంతరం స్వామివారికి పాలు పెరుగు తేనె హరిద్రవం నారికెల జలం సుగంధద్ర ద్రవ్యాలతో స్థాపన తిరుమంజనం నిర్వహించారు. ఉభయ నాంచార్లసమేతుడైన స్వామివారికి ఊంజల సేవ సేద తీరారు, అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే హరికథ నిర్వహించారు. రాత్రి స్వామి వారు దేవదేవుడై మహావిష్ణు అవతారంలో చంద్రప్రభ వాహనంపై తిరుగు నిర్వహించారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతిలిచి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోలాటాలు భజన కోలాహలంగా నిర్వహించారు.

భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం స్వామివారికి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలుగా ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, సూపర్డెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ బాబ, షరాబు సురేష్ కుమార్, కంకణ భట్టాచార్యులు దాశరధి, గోపాలచార్యులు, సెక్యూరిటీ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంబరాలు

**అక్రమ అరెస్టుకు సరైన సమాధానం కూటమి ఘన విజయం : సుబ్రహ్మణ్యం నాయుడు**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ గెలుపుతో గుడిపాల మండలంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. సార్వత్రిక ఎన్నికల గురజాల జగన్మోహన్ విజయం భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద భారీ కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ ఇన్నాళ్లు పడిన కష్టానికి ఫలితం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన గురజాల సొంత మండలం కావడంతో గుడిపాల మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉత్సాహంతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టుతో తన విజయాన్ని ఆపలేరని ఈ విజయం నిదర్శనమే ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ఇక ఎవరు సాటి రారని చరిత్రలో ఈ ఎన్నిక నిలిచిపోతుంది అన్నారు. ప్రజా తీర్పును ఎవరు కూడా మార్చలేంని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేవుడు అన్యాయానికి ఎప్పుడు తోడు ఉండడని న్యాయమే గెలుస్తుందని ఈ అఖండ విజయం ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్య నాయుడు, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి మాజీ జెడ్పిటిసి సుమతి మురళి, ముత్తు ప్రసాద్,శంకర్,రవి నాయుడు, చెల్ల, మధు, ఉదయ, గోల్ల హరి ప్రసాద్‌లతోపాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నెలవల విజయశ్రీ ఘన విజయం



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి నెలవల విజయశ్రీ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య తో పోటా పోటీగా 29115 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. గత ఐదు సంవత్సరములుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పరిపాలన అందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించి సరియైన గుణపాఠం చెప్పిన సందర్భంగా, సూళ్ళూరుపేట నియోజకవర్గంలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటరు దేవుళ్లకు నెలవల విజయశ్రీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జీడి నెల్లూరులో టీడీపీ తొలి విజయం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తొలి విజయం సాధించింది. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఆవిర్భవించి నప్పటినుండి తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జూన్ 4న వెలువడిన ఫలితాలలో జీడీ నెల్లూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మిపై 24869 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఒక లక్ష 80 వేల 874 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూన్ 4న వెలువడిన ఫలితాల్లో టిడిపి అభ్యర్థి డాక్టర్ విఎం థామస్ కు 99455 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మికి 74586 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ బాబుకు 2659 ఓట్లు వచ్చాయి. దీంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ పోస్టల్ బ్యాలెట్‌లు మినహా, 24869 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.



జీడి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే థామస్

## హెూరాహెూరీ పోరులో 'ఆదిమూలం' గెలుపు




**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలు వైసిపి, టిడిపి మధ్య హెూరాహెూరి పోరు సాగింది స్వల్ప మెజారిటీ దిశగా తొలి రౌండ్ నుంచి నుంచి టిడిపి అభ్యర్థి ఆదిమూలం సాధిస్తూ వచ్చారు. మధ్యలో కొన్ని రౌండ్లలో వైకాపా అభ్యర్థి నూక తోటి రాజేష్‌కు మెజార్టీ కనిపించిన చివరకు ఆదిమూలం గెలుపొందడం జరిగింది. ఎన్నికల్లో ఆదిమూలంకు పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 3,739 ఓట్ల మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. అభ్యర్థులు సాధించిన ఓట్లు పోస్టల్ బ్యాలెట్ తో సహా ఇలా ఉంది.. ఆదిమూలం 85471 ఓట్లు, ఎన్ రాజేష్ 81732 ఓట్లు, మెజారిటీ 3739 ఓట్లు. కాంగ్రెస్ అభ్యర్థి బి బాబుకు వచ్చిన ఓట్లు - 5,444 ఓట్లు పోస్టల్ బ్యాలెట్‌లో అభ్యర్థులకు వచ్చిన ఓట్లు .. టిడిపి అభ్యర్థికి 845 ఓట్లు వైసీపీ అభ్యర్థికి 421 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి 20 ఓట్లు.

## పలమనేరులో అమర్నాథ్ రెడ్డి గెలుపుతో సంబరాలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఉదయం నుండి ప్రజలు టీవీల వద్దే వీక్షిస్తూ ఉన్నారు. పలమనేరు 174 ఇరవై ఒక్క రౌండ్లు లెక్కింపులో పలమనేరు నియోజకవర్గం పరిధి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి 20,122 ఓట్లుతో గెలుపొందడం జరిగింది. అదేవిధంగా చిత్తూరు ఎంపీ దుగ్గిమల్ల ప్రసాదరావు కూడా గెలుపొందారు. 15వ వార్డ్ కౌన్సిలర్బిఆర్సి కుమార్, రూపేష్, ఆధ్వర్యంలో స్థానిక సత్య గంగమ్మ గుడి వద్దటెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోనే ప్రధాన కోడలిలో బాణాసంచా పేల్చిసంబరాలు చేసుకున్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, ప్రమీల, పర్వీన్, మంజునాథ్, సుదర్శన్ బాలాజీ, పూల చైతన్య, హరీష్, మోహన్, జగ్గా,మా బాషా, కోటి, మురళి, మురళీకృష్ణ, వెంకటరమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పూతలపట్టు కూటమి టీడీపీ ఎమ్మెల్యేగా డాక్టర్ కలికిరి మురళీ మోహన్ విజయం

## - 15,870 ఓట్లు మెజార్టీ విజయం

**ఐరాల, మేజర్ న్యూస్:** గత మే నెల 13 వతేది సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ఓట్లు ను లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిత్తూరు జిల్లా ఎస్ వి సెట్ కౌంటింగ్ కేంద్రంలో పూతలపట్టు అసంబ్లీ నియోజక వర్గానికి చెందిన ఓట్లును లికించగా వై సి పి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్య రేవుల డాక్టర్ సునీల్ కుమార్ మీద కూటమి టిడిపి ఎమ్మెల్యేగా కలికిరి డాక్టర్ మురళీ మోహన్ 15,870 ఓట్లు భారీ మెజారిటీతో విజయం సాధించారు. పూతలపట్టు అసంబ్లీ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు అయిన కూటమి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కె. మురళీ మోహన్, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్యరేవుల డాక్టర్ సునీల్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం ఎస్ బాబులు పోటీచేశారు. పూతలపట్టు నియోజక వర్గంలో ఐరాల, బంగారు పాళ్యం,తవణంపల్లి, యాదమరి, పూతలపట్టు వంటి ఐదు మండలాల్లో2,20,999 మంది ఓటర్లు ఉన్నాయి. అందులో 2014 ఎన్నికలలో 85,13 శాతం,2019 ఎన్నికలలో 85,92, 2024 ఎన్నికలలో 87,66 పొలైంది. అందులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సునీల్ కుమార్ కు 85,644 ఓట్లు రాగా కూటమి తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కలికిరి మురళీ మోహన్ 100,592 ఓట్లు రాగా సునీల్ కుమార్ పై 15,870 ఓట్లు భారీ మెజార్టీ తో విజయం సాధించారు. దీంతో పూతలపట్టు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారత జనతాపార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు బాణా సంచనాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.



## జీడి నెల్లూరును అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా-డాక్టర్ థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరును అభివృద్ధివైపు పరుగులు పెట్టిస్తానని గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. గంగాధర్ నెల్లూరులో విజయం సాధించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరును అభివృద్ధి వైపు పరుగులు పెట్టించి అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు. గంగాధర నెల్లూరుకు పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులను ఆదుకుంటానని ఆయన అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో గంగాధర నెల్లూరును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ఆయన అన్నారు. గంగాధర్ నెల్లూరులో టిడిపి జెండాను ఎగురవేసి చంద్రబాబు నాయుడుకి అంకితం చేస్తానని ఎన్నికల సమయంలో మాట ఇచ్చానని దీనికి అనుగుణంగా ప్రజలు తనకు బ్రహ్మరథం పట్టి అత్యధిక మెజార్టీని చేకూర్చారని వారి కి రుణపడి ఉంటానని అన్నారు. 10 ఏళ్లు శాసనసభ్యులుగా ఉప ముఖ్యమంత్రిగా నారాయణస్వామి కొనసాగి జీడీ నెల్లూరు అభివృద్ధిని విస్మరించారని ఆయన విమర్శించారు. ప్రజలు ఆయనకు తగిన రీతిలో బుద్ధి చెప్పారని థామస్ అన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి చే గెలుపొందిన డిక్లరేషన్ ఫామ్ ను అందుకున్నారు.



డిక్లరేషన్ను అందుకుంటున్న డాక్టర్ థామస్

# పెత్తందారులపై బలహీన వర్గాల ఘన విజయం

## - "అన్న" వచ్చాడు
## - నియోజకవర్గంలో సంబరాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గంలో అవహేళన చేసిన నోళ్లనే మూయిస్తూ పెత్తందారులపై బలహీన వర్గాలు ఘన విజయం సాధించాయి. నియోజకవర్గంలో మేమెక్కడ ఉంటే అక్కడే విజయం...మేము లేకుంటే ఏమీ ఉండదన్నట్లు వ్యవహరిస్తున్న నాయకులకు దిమ్మ తిరిగే విదంగా ఓటుతో తామేంటో చూపిన బలహీన వర్గాలు సంబరాల్లో మునిగి పోయారు. గూడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్ ఘన విజయం సాధించడం ఆ వర్గాలకు బలం చేకూర్చినట్లైందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. 2019 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నుంచి ఫిరాయించి నాయకులు వైఆస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి పోవడంతో తెలుగుదేశం పార్టీలో శూన్యం నెలకొంది. అప్పటి నుంచి నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా పాశిం సునీల్‌కుమార్ బడుగు బలహీన వర్గాల ప్రజలే లక్ష్యంగా గ్రామగ్రామాన తానున్నానంటు ప్రజల చెంతకు చేరడంలో విజయం సాధించారు. సుకున్నారు. నూదురుమల్లి వారసుడు రామ్‌కుమార్‌రెడ్డి తిరుపతి జిల్లా అధ్యక్షులు కూడ వావడం విశేషం. దీంతో స్వంత నియోజకవర్గం గూడూరుతోపాటు తాను నిలబడిన వెంటకగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల విజయం తనదే అన్నట్లు వ్యవహరించారు. మరోపక్క నల్లపురెడ్డ వారసులు కోవూరు అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి అతని సోదరులు కూడ గూడూరు నియోజకవర్గంలో మాకు తిరుగు లేదన్నట్లు వ్యవహరించారు. మండలంలో మండలంలో 46 పోలింగ్ బూతులకు గాను కేవలం 16 బూతుల్లో మాత్రమే వైసిపి ఆధిక్యం సాధించడం విశేషం. వీరికితోడు చిల్లకూరు మండలంలో దివంగత వేమారెడ్డి రామచంద్రారెడ్డి వారసుడు వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, తీరప్రాంతంలో సీనియర్ నాయకులు యరటపల్లి జానకిరామిరెడ్డి, చింతవరం గ్రామానికి చెందిన సిలికా వ్యాపారి బుర్లా విష్ణువర్ధన్‌రెడ్డి, బల్లవోలు గ్రామానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి, తదితర నాయకుల స్వంత గ్రామాలు మినహా మిగిలిన చిల్లకూరు మండలంలో తెలుగుదేశం పార్టీ దాదాపు 1000 ఓట్లు మెజారిటీ సాధించింది. కోట మండలంలో నల్లపురెడ్డు, అల్లంపాడుకు చెందిన రాష్ట్ర విత్తనాభివృద్ధి ఛైర్మెన్ పేర్నాటి సుస్మితారెడ్డి, రాష్ట్ర సిఇసి సభ్యుడు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డితోపాటు గ్రామ స్థాయి నాయకులు అంతా పెత్తందారులు కావడంతో నియోజకవర్గంలో అందరూ అటు వైపే చూసేవాళ్లు. అయినా ఈ మండలంలో కూడ తెలుగుదేశం పార్టీ దాదాపు 1000 ఓట్లు ఆధిక్యం సాధించింది. ఇక మాజి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కుమారుడు రామ్‌కుమార్‌రెడ్డి లాంటి ఉద్దండులు ఉన్న వాకాడు మండలంలో 1400 ఓట్ల మెజారిటీ రావడం విశేషం. ఇక చిట్టమూరు మండలంలో కూడ హేమ హేమీలు అన్నట్లు వ్యవహరించిన నాయకులు బలహీన వర్గాల ముదంఉ మట్టి కరిచారు. ఇక గూడూరు పట్టణం, మండలంలోని బడా నాయకులు ఓటర్ల తీర్పుతో దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయిందని చెప్పవచ్చు. రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మెన్ పొణక దేవసేనమ్మ, సిఇసి సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డితోపాటు అందరు మహానాయకులు గూడూరులో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందరూ ఉద్దండులే "రాజుగారి బిందెలో పాలు పోయమంటే నీళ్లు పోసిన చందాన వాళ్లు చేస్తారు అని వీళ్లు... వీళ్లు చేస్తారిని వాళ్లు మొత్తం మీద చేతులెత్తేశారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గూడూరు మండలం, పట్టణంలోనే దాదాపు 19,015 ఓట్ల ఆధిక్యం సాధించడంతో నియోజకవర్గంలో తిరుగులేని విజయం సాధించడంలో బడుగు బలహీన వర్గాలు సఫలీకృతం అయ్యారని చెప్పవచ్చు.





# పటిష్ట భద్రత మధ్య కొనసాగిన ఓట్ల లెక్కింపు

## - జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నగర సమీపం లో గల స్థానిక ఎస్వీ సెట్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం ఉదయం 8 గం. ల నుండి మొదలైన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో కాలేజీ వద్ద భద్రతా చర్యలను స్వయంగా పరిశీలిస్తూ కౌంటింగ్ కేంద్రాల లోనికి ప్రవేశిస్తున్న టీచర్లు, ఏజంట్ల గుర్తింపు కార్డులు పరిశీలించి లోనికి అనుమతించిన జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు. కౌంటింగ్ కేంద్రం పరిసరాలు, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి కౌంటింగ్ కేంద్రంలో అమర్చిన సి.సి. కెమెరాల ద్వారా కౌంటింగ్ ప్రక్రియను వీక్షిస్తూ, పటిష్ట బందోబస్తు చర్యలలో భాగంగా కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాతో నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు.కౌంటింగ్ ప్రక్రియ శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరిపించేలా అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ ప్రతి ఒక్కరు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరినీ క్షున్నంగా తనిఖీ చేసి అనుమతించాలని కౌంటింగ్ కేంద్రం చుట్టు ప్రక్కల విధులు నిర్వహిస్తున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలి ఎస్పీ తెలిపారు.

# కరెన్సీ కట్టల అలంకరణలో గంగమ్మ దర్శనం

## - పొంగళ్లతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయం
## - మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరుణించి కాపాడు... గంగమ్మ తల్లీ అంటూ భక్తజనం మంగళవారం సర్వాంగముందర అలంకరణలో కొలువైన శ్రీతాతయ్యగుంట గంగమ్మను కోరి ప్రార్థించారు. పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించి అమ్మవారి పాదాల వద్ద ప్రణమిల్లి ప్రార్థిం చారు. తిరుపతి గంగజాతర తర్వాత ఐదు మంగళవారాలు గంగమ్మకు భక్తులు' మరుపొంగళు మొక్కులు తీర్చుకోవడం అనవాయితీ. ఇందులో భాగంగా గంగజాతర తర్వాత వచ్చిన రెండవ మంగళవారం వేకువజాము నుంచే భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చే పొంగళ్లు పెట్టడం ఆరంభించారు. పొంగళ్లు వైవిధ్యంగా అమ్మవారికి సమర్పించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీతో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయం కిక్కిరిసింది. రెండవ మంగళవారం కావడంతో ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టు విగ్రహానికి అభిషేకం చేశారు. అనంతరం వివిధ కరెన్సీ నోట్లు పుష్పాలతో గంగమ్మ తల్లిని ధనలక్ష్మీ రూపంలో సర్వాంగ సుందర అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జాతరలో వేషాల మొక్కులు చెల్లించని భక్తులు మంగళవారం చిన్నా పెద్ద తేడా లేకుండా భక్తులు భక్తి శ్రద్ధలతో గంగవేషాలు ధరించి ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారి పాదాల వద్ద ప్రణమరిల్లి మొక్కులు చెల్లించారు, మరి కొందరు భక్తులు వేయికళ్లి దుతలు నెత్తిన పెటుకొని ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కుబడిలో భాగంగా భక్తులు ఆలయం వద్ద భక్తులకు అంబళ్లు పోసి, ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయానికి విచ్చేసి భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె. మమత, అర్చకులు, ఆలయ సిబ్బంది. పాల్గొన్నారు.



**గంగమ్మకు వేషాల మొక్కులు తీర్చుకున్న రంగస్థలి....**

శ్రీతాతయ్యగుంట గంగమ్మ మరుపొంగళ్ల సందర్భంగా మంగళవారం రాయలసీమ రంగస్థలి కళాకారులు వివిధ వేషాలతో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మకు జాతర తర్వాత వచ్చే ఐదు మంగళవారాలు భక్తులు మరుపొంగళ్లతో మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఈ ఐదు వారాలు రంగస్థలి కళాకారులు వివిధ వేషాలు ధరించి గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటారు. ఇందులో భాగంగా మంగళవారం రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ వేషాలు ధరించి అమ్మవారి ఆలయానికి చేరుకొని సందడి చేశారు. అనంతరం ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

**ఆకట్టుకున్న ఏడు గంగమ్మల వేషాలు.....**

ఏడు గంగమ్మల వేషధారణలో పలువురు మహిళలు, అమ్మవారి మహిమలు తెలియజేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అలాగే శ్రీరాముడు, హనుమంతుడు, శ్రీకృష్ణదేవరాయలు, కర్ణుడు, దుర్యోధనుడు, శివుడు, అల్లూరి సీతారామరాజు, శ్రీకృష్ణుడు వివిధ పౌరాణిక వేషధారణలతో టిటిడి ఉద్యోగి కృష్ణమూర్తి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, ఎం బ్రహ్మానందం రెడ్డి, కస్పా పద్మనాభం, బి వేణుగోపాల్, గుణశేఖర్, భాస్కర్ ఆచారి మురళి, బి.చంగారెడ్డి, కవిత, పద్మావతి, మాధవి, దనమ్మ వివిధ వేషధారణలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందులో కోదండపాణి, గంగయ్య, కార్యదర్శి కే ఎన్ రాజా పాల్గొన్నారు.

# ఆరణి గెలుపుతో సింగంశెట్టి సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు భారీ మెజారిటీతో విజయం సాధించడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రైల్వే కాలనీలో మంగళవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సింగంశెట్టి సుబ్బరామయ్య నివాసం వద్ద టిడిపి, జనసేన పార్టీ ల నాయకులు కార్యకర్తల మధ్యలో భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో సుభిక్షమైన పాలన అందిస్తూ ప్రజల మనలను పొందడమే లక్ష్యంగా ముందుకు వెళతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ సంబరాలలో తిరుమల కేశవులు, జనసేన నాయకులు పోకల జనార్ధన్, సురేంద్ర రాజు, శేఖర్, దామోదరం, తాయారమ్మ పాల్గొన్నారు.



# నగిరి చరిత్రను తిరగరాసిన భాను ప్రకాష్

**పుత్తూరు మేజర్‌న్యూస్:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన అభ్యర్థులు 136 స్థానాల్లో విజయం సాధించారు. ఇదే సమయంలో టీడీపీ అనేక రికార్డులు బ్రేక్ చేసింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఘన విజయం సాధించారు. 45వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఆయన వైసీపీ అభ్యర్థి మంత్రి రోజాపై ఘన విజయం సాధించారు. దీంతో ఇదే నియోజకవర్గం నుంచి వరుసగా రెండు సార్లు విజయం సాధించిన రోజాపై గాలి భానుప్రకాష్ రికార్డు సృష్టించారు. 2008 నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా పుత్తూరు నియోజకవర్గం నగరి నియోజకవర్గంగా ఏర్పడింది. అప్పటినుంచి ఇక్కడ టీడీపీ అభ్యర్థి గాలి ముద్దుకృష్ణమనాయుడు గెలుస్తూ వస్తున్నారు. అయితే 2014 2019లో రోజా గెలిచింది. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌ను ఓడించేందుకు విశ్వప్రయత్నాలు చేసినా ఫలించలేదు. జనసేన శ్రేణులు పూర్తిస్థాయిలో సహకరించడంతో ఈ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించారు.

**ప్రజల మనిషిగా:** నగరి నియోజకవర్గం అడ్డాగా మారింది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా గాలి ముద్దుకృష్ణమనాయుడు తరువాత ఆయన తనయుడు గాలి బాను ప్రకాష్ పేరుంది. దీంతో ఒకసారి ఓడిపోయిన ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం



సాధ్యమైంది. గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉంటూ అధికారపక్షం అరాచకాలపై గాలి భాను ప్రకాష్ పోరాడుతూ వచ్చారు. గత ఐదేళుగా పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ టీడీపీని నియోజకవర్గంలో మరింత బలోపేతమయ్యేందుకు కృషిచేశారు. నియోజకవర్గంలో సంబరాలు చేసుకున్న టిడిపి జనసేన నాయకులు చిత్తూరు జిల్లా నగిరి నియోజకవర్గం లో నగిరి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ అత్యధిక మెజార్టీ సాధించినందు నాయకులు కార్యకర్తలు సంబరాల్లో మునిగి తేలారు. నియోజకవర్గంలోని నగరి, విజయపురం నింద్ర పుత్తూరు వడమాల పేట మండలాల్లో టిడిపి జనసేన బిజెపి నాయకులు పెద్ద ఎత్తిన ఆలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి విజయాన్ని ఆనందించారు. నగరి నియోజకవర్గంలో రోజా చేసిన అరాచకాలకు నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం అని చెప్పారని వారు చెప్పుకొచ్చారు.

# నారా లోకేష్‌కు రవి నాయుడు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు అభినందనలు తెలిపారు.



గత నెల 13న జరిగిన ఎన్నికలకు సంబంధించి మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో భారీ మెజారిటీ విజయం సాధించింది. ఈ మేరకు మంగళవారం నారా లోకేషను రవి నాయుడు మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి యువ గళం పాదయాత్ర కీలకపాత్ర పోషించిందని, ప్రజలలో మరింత మార్పు తీసుకున్నచ్చిందన్నారు. యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపడంలో కీలక పాత్ర యువగళం పాదయాత్ర పోషించిందన్నారు. తెలుగుదేశం పార్టీ యువతకు న్యాయం చేస్తు యువతకు భరోసా కల్పిస్తుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో చొరవ చూపిస్తామన్నారు.

# చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటాను

## - పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళిమోహన్

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజక వర్గం లోని పలువురు ప్రజలుకు సేవ చేసుకునే భాగ్యంను కల్పించిన నా దేవుడు నారా చంద్రబాబు నాయుడుకి, మా యువ నాయకుడు నారా లోకేష్ ఆ జన్మాంతం రుణ పడి ఉంటానని పూతలపట్టు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో పూతలపట్టు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున 15,870 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధిస్తూ పూతలపట్టు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను పాతారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ మీడియాతో



మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ పూతలపట్టు ప్రజలకు సేవ చేసే భాగ్యంను కల్పించినందుకు వారికి జన్మ జన్మల రుణ పడి ఉంటానన్నారు. పూతలపట్టు ప్రజల జగన్మోహన్ రెడ్డి పాలనతో విసుగు చెంది తనను అఖండ విజయంతో గెలిపించినందుకు ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పాదాభివందనం తెలియజేశారు. తనపై ప్రజలు ఉంచిన నమ్మకంను వమ్ము చేయకుండా ప్రతి నిత్యం పూతలపట్టు నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజక వర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీ మోహన్ తెలిపారు.

# సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్ధ గుంట వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు**

కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు



**పెల్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామం నందు టిడిపి జనసేన బిజెపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. మంగళవారం నాడు వెలువడిన ఎన్నికల ఫలితాలలో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా బరిలో నిలిచిన నెలవల విజయ్ శ్రీ 29115 ఓట్లతో అధ్యధిక మెజారిటీ సాధించారు. ఈ సందర్భంగా చెంబేడు గ్రామంలోని నాయకులు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటూ అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కూటమి బంపర్ మెజారిటీతో అధికారంలోకి రావడం ఆనందదాయకమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వైసీపీ అరాచక పాలనకు తగిన బుద్ధి చెప్పారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లి రెడ్డి,మస్తాన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వేలూరు రమణయ్య, మునీంద్ర,జనసేన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల సంబరాలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం లోని పెనుమూరు మండలంలో, మంగళవారం ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వి థామస్ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో పెనుమూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ ఉత్సవాలను చేపట్టారు. ఈ సందర్భంగా మండల స్థాయి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎన్నికలలో తమ అధినేత చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం తోనే నేడు నెల్లూరు నియోజకవర్గం ఎన్నికల ఫలితాల్లో జయభేరి మోగించడం జరిగిందని వారన్నారు. అనంతరం పెనుమూరు మండలంలోని మతంపల్లి కలవగుంట శాతంభాకం, ఎల్లంపల్లి, నంజరపల్లి, కేసి పల్లి, పలు పంచాయతీలోని గ్రామాలలో దేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచాలు పేలుస్తూ కేరింతలతో చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పలుచోట్ల నాయకులు కేకులు కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు.



పెనుమూరులో సంబరాలు చేసుకుంటున్న దేశం పార్టీ నాయకులు

# ప్రజల తీర్పును గౌరవిస్తాం - వెంకటే గౌడ

**పలమనేరు, మేజర్ న్యూస్:** లో మంగళవారం విలేకర్ల సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిసంక్షేమ పథకాలు అమలు చేసిన కూడా ప్రజల్లో మార్పు రావడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తామన్నారు. అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండి సుధా, ఎస్ కే ఎస్ జాఫర్, రహీం ఖాన్, నాగరాజా, షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన సంబరాలు...

## సైకిల్ స్పీడుకు ఫ్యాన్ గల్లంత్

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల ఊపిరి, తెలుగు ప్రజల జీవనాడి అయినా తెలుగుదేశం పార్టీ పసుపు జెండా అఖండ మెజారిటీతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించే విధంగా విజయాన్ని అందుకుంది. సైకిల్ తొక్కుడుకు ఫ్యాన్ గల్లంతు అయిందని మండల ప్రజలు విజయోత్సవాలతో ఉప్పొంగిపోతూ సంబరాలు జరుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో కదం తొక్కిన తెదేపా తమ్ముళ్ళు కనివిని ఎరుగని రీతిలో విజయాన్ని అందుకున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రి, అమరావతి రూపకర్త , కుప్పం ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడు అఖండ మెజారిటీతో కుప్పంలో గెలవడంతో తెలుగు తమ్ముళ్ల ఆనందాలకు అవధులు లేకుండా పోయింది. ప్రతి గ్రామంలోనూ పెద్ద సంఖ్యలో యువత ప్రజలు బయటకు వచ్చి విజయోత్సవ సంబరాలను గొప్పగా జరుపుకున్నారు. ఈ ప్రజా తీర్పు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నడు కూడా ఊహించి ఉండదని , ప్రజాగ్రహానికి గురైతే ఎవరైనా మట్టి కలవాల్సిందేనని తెదేపా నాయకులు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పలువురు మాట్లాడుతూ 2024 జూన్ 4వ తారీఖున తెలుగుదేశం పార్టీకి విజయాన్ని అందించిన ప్రతి ఒక్క కార్యకర్త ,ప్రజలు, నాయకులు ఎన్నటికీ మర్చిపోరని, అదేవిధంగా తిరిగి తమదే అధికారం అంటూ విర్రవీగిపోయి చంకలు గుద్దుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోయిందంటూ , ప్రజా ఆగ్రహానికి గురైతే ఏ పార్టీ అయినా కూడా గల్లంతైతుందని ఈ సంవత్సరం ఎన్నికల ఫలితాలలో స్పష్టంగా తెలిసిందంటూ వారు తెలిపారు. 48184 అఖండ అఖండ మెజారిటీతో తమ పార్టీకి విజయాన్ని అందించిన ప్రతి ఒక్క కార్యకర్తకు రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా తమ ఆరాధ్య దైవం నవ్యాంధ్ర ముఖ్యమంత్రి తొందర్లో తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తున్న తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

**విజయోత్సవ సంబరాల్లో పలుచోట్ల స్వల్ప ఘర్షణలు...**

మండలంలో తమ నాయకుడు కుప్పం స్థానిక ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడు విజయం అటు రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ విజయాన్ని మండలంలోని పలు ప్రాంతాల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. పలువురు టిడిపి నాయకులను మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను బైండోవర్లు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది. మండలంలోని గుత్తార్లపల్లి గ్రామంలో ఇరు పార్టీల ఘర్షణతో పలువురికి గాయాలు అవ్వడంతో వెంటనే స్థానిక పోలీస్ అధికారులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఘర్షణలు ఒకరికి తీవ్ర గాయాలు కొనడంతో వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.



**మెజారిటీలో ముఖ్యపాత్ర పోషించిన గుడిపల్లి మండలం....**

కుప్పం నియోజకవర్గంలో ఇప్పుడు గుడిపల్లి తెలుగుదేశం పార్టీకి గుండె లాంటిదని ప్రతిసారి స్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సందర్భాల్లో చెబుతూ ఉండేవారని ఆయన అన్నట్టుగానే గుడిపల్లి తెలుగుదేశం పార్టీకి గుండె లాంటిదని మరోసారి గుడిపల్లి మండలం నిరూపించుకుందని, మండలంలోని ప్రతి కార్యకర్త, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఎన్నడూ లేని విధంగా ఓటింగ్ లో పాల్గొని తమ నాయకుడిని అధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. తమ నాయకుడి విజయంతో మండలంలోని కాడేపల్లి మరియు గుడిపల్లి గ్రామాల్లో పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని కేకులు కట్ చేసి, టపాకాయలు అంటించి విజయోత్సవాన్ని వేడుకుగా జరుపుకున్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క తెలుగోడు గర్వంగా చెప్పుకొని విజయాన్ని రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి అందించాలని వారందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి

**- కౌంటింగ్ విధులను సమర్థవంతంగా నిర్వర్తించిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ఎలాంటి చిన్న సంఘటన కూడా జరగకుండా సజావుగా జరిగిందన్నారు. కౌంటింగ్ బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించిన పోలీసు సిబ్బందికి మరియు అధికారులకు పేరుపేరునా అభినందిస్తూ జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు తమ వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించిన జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.



# వైసీపీ నాయకులకు కర్ర కాల్చి వాత పెట్టిన ఏపీ ఓటర్లు

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సీ. వి నాయుడు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు యస్సి వి నాయుడు 2024 ఎన్నికల ఫలితాలకు సంబందించి ఆయన నివాసంలో మాట్లాడారు. ఈ సందర్భంగా టీడీపీ-జనసేన-బిజెపి పార్టీ లలో గెలుపొందిన ఎమ్మెల్యే, యం.పి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లు తెలివైనవారని, వైసీపీ ప్రభుత్వ నాయకులు ఓటర్లకు వేల రూపాయలు ఇచ్చి ఎరవేసిన కూడా వారి పాచికలు ఓటర్ల ముందు పారలేదు అని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గురించి మాట్లాడుతూ, బియ్యపు మధుసూదన్ రెడ్డి గతంలో తనకు ముప్పై తొమ్మిది వేలకు పైగా మెజారిటీ వచ్చిందని, ఈసారి కూడా తప్పకుండా తానే గెలుస్తానని, అవసరం ఉంటే నారా లోకేష్, నారా చంద్రబాబు నాయుడు అయినా పోటీకి రావొచ్చు అని సవాల్ విసిరారని గుర్తు చేసారు. అయ్యా మధుసూదన్ రెడ్డి మీరు నియోజకవర్గంలో చేసిన అన్యాయం, దౌర్జన్యం ప్రజలు గమనించారు. నువ్వు వేలకు వేలు రూపాయలు ఎరగా వేసావు, అలాగే ఓటర్ ని మభ్యపెట్టే కానుకలు ఇచ్చావు అయినా నీ దౌర్జన్యం కారణంగా అవి ఏమి పనిచేయలేదు, ఓటర్లు నీకు సరిగ్గా బుద్ధి చెప్పారు అని ఎద్దేవా చేసారు. వై. యస్. జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశం పెట్టి మాట్లాడుతూ, తాను ఎంతో బాగా సంక్షేమ పథకాలను అందించినప్పటికి ఓటమి పాలయ్యానని చెప్పారని, అన్నీ గమనిస్తు ప్రజలు నీకు ఓటు ఎలా వేస్తారని భ్రమపడ్డావు అని అన్నారు. కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా టీడీపీ-జనసేన-బిజెపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యస్. సి. వి నాయుడు నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యస్. సి. వి నాయుడు గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యస్. సి. వి నాయుడు గారు ఏ పార్టీ కి మద్దతు పలికితే ఆ పార్టీ విజయం సాధించడం తథ్యం అని, ఆ విషయం ఈ ఎన్నికల్లో మళ్లీ రుజువయ్యింది అని అన్నారు. అనంతరం జై టీడీపీ, జై జనసేన, జై బిజెపి అంటూ నినాదాలు చేశారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో పూతలపట్టు కూటమి అభ్యర్థి కె.మురళీమోహన్

**ఐరాల, మేజర్ న్యూస్:** పూతలపట్టు నియోజక వర్గం టిడిపి, జనసేన, బి జేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీ మోహన్ ఎస్వి సెట్ నందు జరుగనున్న స్వార్త్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు కార్యక్రమానికి వెళ్లే ముందు మంగళవారం వేకుజామన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో మంగళవారం వేకుజామన జరిగిన సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారి ఆశిశ్శులు అందుకున్నారు. ఈసందర్బంగా మురళీమోహన్ పూతలపట్టు అసంబ్లీ నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించాలని స్వామి వారిని కోరుకున్నానన్నారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు అశ్వరచన చేసిన తరువాత స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మధుసూదన్ రావు, నరసింహులు నాయుడు, కాణిపాకం ఆలయ మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఎన్. ప్రవీణ్ కుమార్, లతోపాటు బిజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ విజయోత్సవ సంబరాలు

**రామచంద్రపురం, మేజర్న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంతో తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటరీ కార్య నిర్వహణ



కార్యదర్శి జెడి జగన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పరిపాలిస్తున్న రావణాసుర రాజ్యం పోయి ఈరోజు నుండి రామ రాజ్యం రావడంతో ప్రజలందరూ సంబరాలు చేసుకుంటున్నార న్నారు. చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తనానికి చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలందరూ ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించడం సంతోషకరమన్నారు. ఇది మన అందరి విజయం అన్నారు. ఈ ఈ విజయోత్సవ సంబరాల్లో గిరి నాయుడు, జైచయచంద్ర నాయుడు, మధుసూదన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

## కార్వేటినగరంలో టీడీపీ నాయకుల సంబరాలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అత్యధిక మెజార్టీ సాధించడంతో తెలుగుదేశం పార్టీ చెందిన కార్వేటినగరం మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి జనసేన పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ థామస్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై కేక్ కట్ చేసి ప్రతి గ్రామంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు యుగంధర్, రవి యాదవ్, త్యాగరాజు కుమార్, నౌషాద్, సంధాని, దస్తగిరి, చంగల్ రాయల్, రియాజ్, యాకూబ్, జగన్నాథం, సోము వాసుదేవ రెడ్డి, ఎమ్మెల్యే తమ్ముడు నీది, నాయకులు కార్యకర్తలు అభిమానులు.

## టిడిపి నేతల సంబరాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో టిడిపి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో తిరుపతిలో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం టిడిపి మెజారిటీ రావడంతో కరకంబాడి రోడ్డులోని తెలుగుదేశం కార్యాలయం వాన అసలు తెలిసి మిఠాయిలు పంచిపెట్టుకొని విజయోత్సవం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఉట్లసురేంద్ర నాయుడు మాట్లాడుతూ.. ప్రజలు చంద్రబాబు పైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి పదంలో తిరుపతిని తీసుకెళ్తామని తెలియజేశారు. కూటమి విజయం అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల రుణం తీర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటముని, ఉదయ్, జయంతి, వాణి, రమేష్, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరణికి మునిరామయ్య శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు గెలుపొందడంతో టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ముని రామయ్య కుటుంబ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ముని రామయ్య నివాసం వద్ద వారి కుటుంబ సభ్యులతో టిడిపి నాయకులతో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆరణి నివాసానికి వెళ్లి సాలువుతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# నా గెలుపు ప్రజలకు అంకితం

- -30 ఏళ్ల రికార్డు బద్దలు కొట్టాం
- కూటమి సహకారం, కార్యకర్తలు కృషి ఫలించింది.
- చంద్రబాబుకు కానుక చంద్రగిరి నియోజకవర్గం
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని



**చంద్రగిరి , మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో నా గెలుపు ప్రజలకు అంకితమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై 43852) ఓట్ల భారీ మెజార్టీ తో గెలుపొందారు. బుధవారం కౌంటింగ్ ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. 1994లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి నారా రామ్మూర్తి నాయుడు గెలుపొందారని అన్నారు. 2024 ఎన్నికల్లో 30 ఏళ్ల చరిత్ర ను తరగరాశామని వ్యాఖ్యానించారు. 43,852 వేల ఓట్లు రికార్డు మెజార్టీ అందించిన చంద్రగిరి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కూటమి సహకారం, కార్యకర్తల కృషి ఫలితమే నా గెలుపుకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు. ఈ గెలుపును చంద్రబాబుకు కానుకగా అందిస్తున్నానని ప్రకటించారు. నా గెలుపులో భాగస్వామ్యమైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, నా వెన్నంటూ ఉంటూ నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. చంద్రబాబు ఆశీస్సులతో, నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని వెల్లడించారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావులేకుండా, కుల, మత, వర్గ తారతమ్యాలు లేకుండా అభివృద్ధే ఏకైక అజెండా గా పని చేస్తానని పేర్కొన్నారు.

## ఆరణి ' గెలుపుతో సింగంశెట్టి ఆధ్వర్యంలో సంబరాలు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** తిరుపతి ఎమ్మెల్యేగా ఆరని భారీ మెజార్టీతో గెలుపొందడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రైల్వే కాలనీలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సింగంశెట్టి సుబ్బరామయ్య నివాసం వద్ద టిడిపి, జనసేన పార్టీ ల నాయకులు కార్యకర్తల మధ్యలో భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలకు సుబ్బరామయ్య పంచిపెట్టారు.



చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో సుభిక్షమైన పాలన అందిస్తూ ప్రజల మనలను పొందడమే లక్ష్యంగా ముందుకు వెళతామని సుబ్బరామయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ సంబరాలలో తిరుమల కేశవులు, జనసేన నాయకులు పోకల జనార్ధన్ ఈ సురేంద్ర రాజు శేఖర్ దామోదరం తాయారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## 19 రౌండ్లలోను టిడిపికే ఆదిక్యం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో జూన్ 4న వెలువడిన ఫలితాల్లో ప్రతి రౌండులోనూ టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ కు మెజార్టీ లభించింది. గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి 19 రౌండ్ లను అధికారులు కేటాయించారు. మొదటి రౌండులో 863, రెండవ రౌండ్లో 151, మూడవ రౌండ్ లో 1071, నాల్గవ రౌండ్లో 2310, ఐదవ రౌండ్ లో 667, ఆరవ రౌండులో 556, ఏడవ రౌండ్లో 2904, ఎనిమిదవ రౌండ్లో 2500, తొమ్మిదవ రౌండ్లో 2184, పదవ రౌండ్లో 1827, 11వ రౌండ్ లో 1371, 12 వ రౌండ్లో 1377, 13వ రౌండ్లో 1311, 14వ రౌండులో 1127, 15వ రౌండ్లో 278, 16వ రౌండ్ లో 803, 17వ రౌండ్ లో 1608, 18వ రౌండ్లో 1359, 19వ రౌండ్లో 602 ఓట్లు మెజార్టీ టిడిపి అభ్యర్థి థామస్కు దక్కింది. ఆరవ రౌండు ఫలితాలు వచ్చేసరికి వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మి ఎన్నికల కౌంటింగ్ నుండి నిష్క్రమించింది ప్రతి రౌండ్ లోను టిడిపి అభ్యర్థికి మెజార్టీ లభించడంతో జీడి నెల్లూరులోని ఆరు మండలాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారని థామస్ వెల్లడించారు.

## కూటమి విజయం ముందే ఊహించినదే...

## - టిడిపి నాయకులు లోకనాథం యాదవ్

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** ఏపీలో నిర్వహించినటువంటి ఎన్నికల్లో కూటమి విజయం వరిస్తుందని ముందే ఊహించినది అని టిడిపి నాయకులు లోకనాథం యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి విజయం సాధించిన సందర్భంగా కార్యకర్తలకు ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం 45 వ వార్డు డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున బాణ సంచి పేలుస్తూ, స్వీట్లు పంచడం జరిగింది. తిరుపతి నగరం ఆధ్యాత్మిక తో పాటు విద్య ఉపాధి రంగాలలో కూడా ఈ ప్రభుత్వం ముందుకు నడిపిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దూసుకు వెళ్తుందని తెలిపారు.

## టిడిపి నేత సత్తు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా తిరుపతి నియోజకవర్గంలోని స్థానిక 44వ డివిజన్ నందు మధురానగర్లో విజ యోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. విజయోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి పూర్ణానంద చౌదరి ఆధ్వర్యంలో పెద్ది ఎత్తున బాణాసంచా పసుపు రంగులు చల్లుకునే సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార కమిటీ రాష్ట్ర నాయకులు సత్తు మధుసూదన్ యాదవ్ స్థానిక 44వ డివిజన్ నాయకులు గురు స్వామి మునిరత్నం పార్వతమ్మ భారతమ్మ శంకర్ ఈశ్వరయ్య, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముని ప్రసాద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవికి మిద్దెల హరి రాజీనామా

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం** వైసీపీ సీనియర్ నేత, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ ఆప్కో డైరెక్టర్ మిద్దెల హరి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పదవికి మంగళవారం రాజీనామా చేశారు. ఆ మేరకు ఆర్టీసీ ఎండీకి తన రాజీనామా లేఖను పంపారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తమ పార్టీ ఘోర పరాభవాన్ని ఎదుర్కొన్న సందర్భంగా ప్రజా తీర్పును గౌరవిస్తూ తాని నిర్ణయం తీసుకున్నట్లు మిద్దెల హరి వివరించారు. తనకు సహకరించిన ఆర్టీసీ యాజమాన్యానికి, ప్రజలకు, నాయకులకు, అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపు కుందాం రండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవం జరుపుకొనుటకు అందరూ రావాల్సిందిగా పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర పిలుపునిచ్చారు. పలమనేరు పట్టణంలోని గ్రంథాలయంలో ఉదయం 9 గంటలకు పర్యావరణ మిత్రులందరు కలుసుకోవాలని ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మొక్కలు నాటి పర్యావరణ ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు కాలుష్యానికి విరుగుడు మొక్కలు నాటడమే అని తెలుసుకోవాలని కోరారు.

# చరిత్ర తిరగరాసిన దగ్గుమళ్ల

**రెండవ స్థానంలో తాజా మాజీ ఎంపీ రెడ్డప్ప**
**డిపాజిట్లు కోల్పోయి భంగపడ్డ**
**కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ సభ్యుడిగా తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికల బరిలో దిగిన దగ్గుమళ్ల ప్రసాదరావు అత్యధిక మెజారిటీతో గెలిచి చరిత్ర తిరగరాశారు. గత నెల 13వ తేదీన నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ క్రమంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంకు సంబంధించి 16 రౌండ్ల లెక్కింపులో మొత్తం 12,31,496 ఓట్లు పోలయ్యాయి. వీటిలో టిడిపి అభ్యర్థి ప్రసాదరావుకు 6,74,338 ఓట్లు పోల్ కాగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఎన్.రెడ్డప్ప ఖాతాలో 4,85,144 ఓట్లు వచ్చాయి. దీంతో టిడిపి అభ్యర్థి ప్రసాదరావు 1, 89, 194 ( పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మినహా) మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెడ్డప్పపై ఘన విజయం సాధించారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం జగపతికి 25, 661 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి విజయ్ కుమార్ కు కేవలం 11, 815 ఓట్లు మాత్రమే పోలై డిపాజిట్లు కోల్పోయి అధికార ప్రతిపక్షాలకు ఎదురీదలేక భంగపడ్డారు. ఈ దఫా ఎన్నికల్లో నోటాకు 10'518 నమోదు కావడం గమనార్హం. ఇదిలా ఉండగా రాత్రి 8 గంటలు దాటినా చిత్తూరు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంటు స్థానానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను ఆయా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వెల్లడించలేదు. దీంతో విజయం సాధించిన ఆయా ఎమ్మెల్యేలు, ఎంపీల మెజారిటీలను కచ్చితంగా లెక్కించే అవకాశం లేకపోయింది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు చిత్తూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో దాదాపు 15 వేలకు పైగానే మెజారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో అనధికార లెక్కల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల మెజారిటీని కలుపుకొని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు దాదాపు 2 లక్షల ఓట్లకు పైగానే మెజారిటీ విజయం సాధించినట్లు పరిగణించవచ్చు.



# గురజాల జగన్ మోహన్ అనే నేను..

**- భారీ మెజారిటీతో విజయం**
**- ద్వితీయ స్థానంలో సరిపెట్టుకున్న వైకాపా**
**- డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్, ఇతర అభ్యర్థులు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

చిత్తూరు శాసనసభ్యుడిగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గురజాల జగన్ మోహన్ ఎన్నికయ్యారు. మంగళవారం నగర సమీపంలోని స్థానిక ఎస్వీసెట్ ఇంజనరింగ్ కాలేజీలో చేపట్టిన ఓట్ల లెక్కింపులో ఆయన 13,335 పోస్టల్ బ్యాలెట్ ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. వైకాపా తరపున పోటీచేసిన ఎంసీ విజయానందరెడ్డి ద్వితీయ స్థానంతో స రిపెట్టుకున్నారు. మంగళవారం ఉదయం 17 రౌండ్లలో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపుని చేపట్టారు. తొలత పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు పూర్తి చేశారు. ఈ క్రమంలో టిడిపి అభ్యర్థి గురజాల జగన్ మోహన్‌కు స్పష్టమైన మెజారిటీ లభించింది. అనంతరం 17 రౌండ్ల లెక్కింపును చేపట్టారు. ఇందులో మొదటి రెండు నుంచి చివరి రౌండు వరకు గురజాల జగన్ మోహన్ ఆధిక్యత సాధిస్తూ వచ్చారు. ద్వితీయ స్థానంతో సరిపెట్టుకున్న వైకాపా అభ్యర్థి చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది నుంచి గెలుపు ధీమాతో కొనసాగిన అభ్యర్థి విజయానంద రెడ్డి ఆయన అంచనాలకు భిన్నంగా ఫలితాలు ముగిసిన సమయానికి ద్వితీయ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 17 రౌండ్లలో పోలైన ఓట్లకు గాను టిడిపి అభ్యర్థి గురజాల జగన్ మోహన్ కు 85,734 ఓట్లు పోల్ కాగా,వైకాపా అభ్యర్థికి 72,399 ఓట్లు వచ్చాయి. దీంతో టీడీపీ అభ్యర్థి 13,350 ఓట్లతో 172 చిత్తూరు నియో జకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ధ్రువీకరించారు.

**డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్, ఇతరులు..** ఈ నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన టికారాం, బీఎస్పీ, జనసంఘ్ పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం. అధికార ప్రతిపక్ష పార్టీలపై ఉన్న ప్రజా వ్యతిరేకతను విజయ తీరాలకు చేరు స్తుందని భావించి పోటీచేసిన కాంగ్రెస్‌అభ్యర్థి టికారాం అంచనాలు తారుమారయ్యాయి. ఆయనకు మొత్తం 17 రౌండ్లులో కేవలం 3,197ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**టిడిపి శ్రేణుల సంబరాలు...** స్థానిక బీవీ రెడ్డి కాలనీలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన గురజాల జగన్ మోహన్ నివాసం, స్థానిక టీడీపీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. సాయంత్రం మూడు గంటలకల్లా తుది రౌండ్ ఫలితాలు వెలువడిన వెంటనే టిడిపి శ్రేణులు రంగులు చల్లుకుని స్వీట్లు పంచిపెట్టుకుని, సంబరాలలో మునిగితేలారు. ఇదిలా ఉండగా చదురుమదురు సంఘటనలు మినహా చిత్తూరు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం విశేషం.





# చంద్రగిరిలో పులివర్తి నాని ప్రభంజనం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని ప్రభంజనం సృష్టించారు. కనీవినీ ఎరుగని రీతిలో 43 వేలకు పైగా తన సమీప ప్రత్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై విజయం సాధించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పులివర్తి నాని లు నువ్వా నేనా అన్నట్లు ప్రచారంలో కష్టపడ్డారు. కౌంటింగ్‌లో టీడీపీ మెజారిటీ ఏకపక్షంగా సాగింది. ఎప్పుడూ లేనివిధంగా చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని భారీ మెజారిటీతో విజయం సాధించారు.

1978వ సంవత్సరంలో చంద్రగిరి నియోజకవర్గం ఏర్పడింది. అప్పటినుంచి 2014 వరకు చంద్రగిరి శాసనసభ్యులలో మీసాల వెంకట్రామానాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నారా చంద్రబాబు నాయుడిపై 17 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొదటి స్థానం. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా,పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని పోటీ చేశారు. ఈఎన్నికల్లో 42000 ఓట్ల మెజారిటీతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపొందారు. గత నెల 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో పులివర్తి నాని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పోటీపడ్డారు. చంద్రగిరిలో ఇరు పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు హోరా హోరిగా కష్టపడ్డారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అయితే పులివర్తి నాని గెలుస్తారని జోరుగా బెట్టింగులు కాచారు. కౌంటింగ్ లో టిడిపి అభ్యర్థి పులివర్తి నానికి 43852 ఓట్ల మెజారిటీ దాటడంతో ఎన్నికలు ఏకపక్షంగా జరిగినట్టు తెలుస్తోంది. మొదటి రౌండ్ నుంచే పులివర్తి నాని తన జోష్ చూపించారు. 20 రౌండ్లలో ప్రతి రౌండ్లో పులివర్తి నాని స్పష్టమైన మెజారిటీ సాధించారు. ఎర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు, పాకాల, చంద్రగిరి, తిరుపతి రూరల్, రామచంద్రపురం, తిరుపతి అర్బన్ మండలాలలో స్పష్టమైన ఆధిక్యత లభించింది. పులివర్తి నాని 43వేల ఓట్లు పైగా మెజారిటీ సాధించి విజయదుందుభి మోగించారు. కనీవినీ ఎరుగని రీతిలో పులివర్తి నాని మెజారిటీ సాధించి విజయం సాధించడంతో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆయనకు కౌటింగ్ వద్దనే శుభాకాంక్షలు తెలిపారు.



**ఈ విజయం చంద్రబాబు కష్టం...** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో ఆయన కష్టమేనని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. కౌంటింగ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ కుటుంబం సభ్యులు ఈ రాష్ట్రంలో ఎన్నో అవమానాలు పడ్డారన్నారు. కుటుంబ సభ్యులందరూ రాష్ట్రంలో ప్రచారానికి వెళ్లారు. వారి కష్టానికి తగిన ఫలితం ఈరోజు రాష్ట్ర ప్రజలు చంద్రన్నకు కానుకగా ఇచ్చారన్నారు. మీడియా ను, అధికారులను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

## ఆరణికి పసుపులేటి హరిప్రసాద్ శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

తిరుపతి ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణి శ్రీనివాసులకు ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి జనసేన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఆరణి శ్రీనివాసులు 62 వేల ఓట్లతో భారీ విజయం సాధించారు. ఈ మేరకు ఆరణి శ్రీనివాసులకు భారీ పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఎన్నికల డిక్లరేషన్ అందుకున్న ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణి శ్రీనివాసులు ఎన్నికల అధికారి అదితి సింగ్ నుంచి డిక్లరేషన్ ను అందుకున్నారు. గత నెల 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు భారీ మెజారి టీతో గెలిపి విజయం సాధించారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎన్నికల అధికారి అదితిసింగ్ డిక్లరేషన్‌ను అందజేశారు. ఇందులో టిడిపి నాయకులు వుకా విజయ్ కుమార్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఎన్ వి ప్రసాద్, కార్పొరేటర్ ఆర్సి ముని కృష్ణ, నైనారు మహేష్ యాదవ్, ఆరణి జగన్, మదన్, శివ, టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232